2. వలదు వలదు యేడువవలదు – వెళ్ళుడి గలిలయకు – తాను
చెప్పిన విధమున తిరిగి లేచెను – పరుగిడి ప్రకటించుడి ॥గీతం॥

3. అన్న –కయపవారల సభయు అదరుచు పరుగిడిరి – ఇంక
భూతగణముల ధ్వనిని వినుచు – వణకుచు భయపడిరి ॥గీతం॥

4. గుమ్మముల్ తెరచి చక్కగ నడువుడి – జయవీరుడు రాగా
మీ వేళతాళ వాద్యముల్ – బూరలెత్తి ధ్వనించుడి ॥గీతం॥

# 650

ప॥ చూడుము గెత్సెమనే – తోటలో నా ప్రభువు
పాపి నాకై వి–జ్ఞాపన చేసెడి – ధ్వని వినబడుచున్నది
పాపి నీకై విజ్ఞాపన చేసెడి – ధ్వని వినబడుచున్నది

1. దేహమంతయు నలగి – శోకము చెందినవాడై
దేవాది దేవుని – ఏకైక సుతుడు పడు వేదనలు నా కొరకే ॥

2. తండ్రి ఈ పాత్ర తొలగున్ – నీ చిత్తమైన యెడల
ఎట్లయినను నీ – చిత్తము చేయుటకు నన్నప్పగించితివనెను ॥

3. రక్తపు చెమట వలన – మిక్కిలి బాధనొంది
రక్షకుడేసు – హృదయము పగులుగ – విజ్ఞాపనము చేసెనే ॥

4. ముమ్మారు భూమిమీదపడి మిక్కిలి వేదనచే – మన యేసు
ప్రభువు – తానే వేడుకొనెను – పాపుల విమోచన కొరకే ॥

5. ప్రేమామృత వాక్కులచే – ఆదరించెడి ప్రభువు – వేదన
సమయమున – బాధపరచెడి వారి కొరకు ప్రార్థన చేసెనే ॥

6. నన్ను తనవలె మార్చెడి – ఈ మహా ప్రేమను త–ల–చి
తలచి హృదయము కరుగగ – సదా కీర్తించెదను ॥చూడు॥

# 651

ప॥ జయ జయ యేసు జయయేసు – జయజయ క్రీస్తు జయక్రీస్తు
జయజయరాజా జయరాజా – జయజయస్తోత్రం జయసోత్రం ॥జయ॥

1. మరణము గెల్చిన జయయేసు – మరణము ఓడెను
పరమ బలమొసగు జయయేసు – సమాధి ఓడెను జయయేసు ॥జయ॥



2. సమాధి గెల్చిన జయయేసు – సమాధి ఓడెను జయయేసు
క్షమించుము నను జయయేసు – అమరమూర్తివి జయయేసు ॥జయ॥

3. సాతాను గెల్చిన జయయేసు – సాతాను ఓడెను జయయేసు
పాతవి గతియించె జయయేసు – దాతవు నీవే జయయేసు ॥జయ॥

4. బండను గెల్చిన జయయేసు – బండయు ఓడెను జయయేసు
బండలుదీయుము జయయేసు – అండకు ఓడెను జయయేసు ॥జయ॥

5. ముద్రను గెల్చిన జయయేసు – ముద్రయు ఓడెను జయయేసు
ముద్రలు జీల్చుము జయయేసు – ముద్రించుమునను జయయేసు॥జయ॥

6. కావలిగెల్చిన జయయేసు – కావలి ఓడెను జయయేసు
సేవలో బలమును జయయేసు – జీవమునీవే జయయేసు ॥జయ॥

7. దయ్యాల గెల్చిన జయయేసు – దయ్యాలు ఓడెను జయయేసు
కయ్యము కలిగిన జయయేసు – అయ్యో నీవే జయయేసు ॥జయ॥

# 652

ప॥ జయ విజయమని పాడుదమా – జయ విజయుడగు యేసునకు
అపజయమెరుగని దేవునకు జయస్తోత్రం స్తుతిచేయుదమా ॥

1. ఇహమందు పలు ఆపదలు ఎన్నో కలిగినను
నా హస్తములు పట్టుకొని వడివడిగా నన్ను నడిపించును ॥

2. మహా దయాళుడు యెహోవా నన్నిల కరుణించి
నా పాపముల అన్నింటి మన్నించి మలినము తొలగించును ॥

# 653

ప॥ జీవితమంత నీ ప్రేమగానం ప్రణుతింతుము యేసుదేవా
ప్రచురింతు మేము – నీ కీర్తిన్ – ఆనందగానంబుతో ॥జీవిత॥

1. సర్వసమయుములలో నీ స్తుతిగానం – ఎల్లవేళలయందు
నీ నామధ్యానం – మాకదియే మేలు – ఈ జీవితమున – స్తుతియింతు నా
రక్షకా ॥జీవిత॥